# పత్రికా ప్రకటన

(ది.23.09.2020)

## (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ సెట్ - 2020)

**ఏఎన్‌యుపీజీ సెట్-2020** ద్వారా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ కళాశాలలు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం విశ్వవిద్యాలయం, ఒంగోలు; మరియు గుంటూరు & ప్రకాశం జిల్లాలోని అనుబంధ పీజీ కళాశాలలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ధరఖాస్తు సబ్మిషన్‌కు **ఎటువంటి అపరాద రుసుము లేకుండా గడువు తేది 30 సెప్టెంబర్, 2020** వరకు పొడిగించడమైనది. **రూ.500/- ల అపరాద రుసుముతో అక్టోబర్ 1 నుండి 5వ తేదీ** వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తును సబ్మిట్ చేయుటకు అవకాశం ఇవ్వడం జరిగింది.

**ప్రవేశ పరీక్షల టైమ్ టేబుల్ :**

**ఏఎన్‌యుపీజీ సెట్-2020** ప్రవేశ పరీక్షలను **అక్టోబర్ 10 మరియు 11వ తేదీ** లలో రోజుకు మూడు సెషన్ల చొప్పున నిర్వహించుటకు నిర్ణయించారు. ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను వెబ్‌సైట్ నందు పొందుపరచడం జరుగుతుంది. అభ్యర్థులు **ప్రవేశ పరీక్షల హాల్‌టికెట్స్‌ను అక్టోబర్ 6 వ తేది** నుండి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

ప్రవేశ పరీక్షలను మొదటగా నిర్ణయించిన గుంటూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి మరియు విశాఖపట్నం పట్టణాలలోనే కాకుండా కోవిడ్-19 దృష్ట్యా అభ్యర్థుల సౌకర్యార్థం వారికి దగ్గరగా ఉండేటట్లుగా నర్సరావుపేట, మాచర్ల, బాపట్ల మరియు మార్కాపురం పట్టణాలలో నూతన పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

**ప్రవేశ పరీక్ష సెంటర్లను మార్చుకొనుటకు:**

ప్రవేశ పరీక్షకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి యొక్క ఏఎన్‌యు పీజీ సెట్-2020 అప్లికేషన్ నంబర్, మొబైల్ నంబర్, పుట్టిన తేది వంటి వివరాలను అడ్మిషన్స్ కార్యాలయ వెబ్‌సైట్ **(www.anudoa.in)** లో నమోదు చేసి అప్పుడు ఎంచుకున్న ప్రవేశ పరీక్ష సెంటర్‌ను ఇప్పుడు నూతన పట్టణాలలో ఏర్పాటుచేసిన సెంటర్లకు సెప్టెంబర్ 30వ తేది లోపు మార్చుకోవచ్చును. కావున అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమకు దగ్గరగా ఉన్న ప్రవేశ పరీక్ష సెంటర్‌ను ఎంపిక చేసుకోగలరు.

మరిన్ని వివరములకు ల్యాండ్ లైన్ నంబర్లు 0863-2346138 / 171 మరియు మొబైల్ నంబర్ 9440258811 / 22 లను సంప్రదించగలరు.

బి. హరిబాబు
డైరెక్టర్
డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
DIRECTOR
DIRECTORATE OF ADMISSIONS
ACHARYA NAGARJUNA UNIVERSITY
NAGARJUNA NAGAR-522 510. A.P., INDIA